కింగ్ జేమ్స్ బైబిల్ స్టడీ కరస్పాండెంట్ కోర్సు
ఎ.టి. అగ్రహారం :: గుంటూరు - 522 004
(హైవే ఎవాంజెలిస్టిక్ మినిస్ట్రీస్ పరిచర్య)
బైబిలు పరమైన శిష్యత్వము

# దేవుని వాక్యము

## 5వ పాఠము - దేవుని వాక్యము

ఈ లోకములో నున్న ఏ మతము నుండియైనా క్రైస్తవ్యాన్ని వేరు పరిచేది దేవునిచే వ్రాయబడిన అధికార పూర్వకమైన వాక్యమే. దేవుని వాక్యము కలిగియుండుట క్రైస్తవాభివృద్ధికి యేసు క్రీస్తు యొక్క కృప మరియు జ్ఞానము అవసరము. దేవుని వాక్యం నుండి ప్రతిదాన్ని క్షుణ్ణంగా తెలుసుకొని ఒక క్రైస్తవుని నిలబెట్టి తన జీవితాన్ని చక్క పరచుకొనుటకు అందరికి తెలిసి, వాడుకగా వున్నది అధికార తర్జుమాతో కూడిన కింగ్ జేమ్స్ వర్షన్ బైబిలు.

ఈ పాఠము యొక్క ముఖ్య ఉద్దేశ్యము ఏమనగా నూతన క్రైస్తవుల్ని బైబిలు మూల పాఠాలతో ముందుకు నడిపించుట మరియు తన దైనందిన జీవితంలో ఏ విధముగా సంబంధం కల్గి యుండాలన్నది. కాబట్టి అతడు యేసుక్రీస్తుతో నడిచే ప్రతి అడుగును బట్టి దాని యొక్క సూత్రములు ఏవిధమైనట్టివో తాను అర్థం చేసుకోగలడు.

1. రక్షణలో దేవుని వాక్యము చాలా చురుకైనది.

ఎ) 1 పేతురు 1 : 23 ఈ విధంగా చెప్తుంది. ఒక మనుష్యుడు దేవుని వాక్యంద్వారా తిరిగి జన్మించును. నూతన జన్మను పొందుటకు దేవుని వాక్యం కారకుడుగా లేదా కర్తగా నున్నది.

బి) ఎఫెసీ 2 : 8-9 - మీరు దేవుని కృప ద్వారా రక్షింపబడియున్నరు. రోమా 10 : 17 - కాగా వినుట వలన విశ్వాసము కలుగును మరియు వినుట దేవుని వాక్యము వలన కలుగును.

సి) యాకోబు 1 : 21 - దేవుని వాక్యము మీ అందరి ఆత్మలను రక్షింపగలదై యుండెను.

డి) 1 కొరింథీ 15 : 1-4లో నాలుగు విధములైన బైబిలు యొక్క సువార్త సారాంశాన్ని తెల్పుచున్నది.

1. యేసు క్రీస్తు మన పాపముల నిమిత్తమై మరణించాడు.
2. అతడు సమాధి చేయబడెను.

3. తిరిగి మరణమునుండి అనగా సమాధి నుండి లేచెను.
4. లేఖనముల ప్రకారముగా.

ఇ) పాపమును గూర్చి బైబిలు చెప్పు దాన్ని నీవు తప్పక నమ్మాలి. అలాగే నీ యొక్క స్థితి మరియు నిన్ను రక్షించుటకు గల దేవుని రక్షణప్రణాళికను గుర్తించాలి/నమ్మాలి.

2. దేవుని వాక్యం ద్వారా నీవు రక్షింపబడినప్పటి నుండి అది నిన్ను నడిపేదిగా, నీవు ఏ విధంగా జీవించాలో చెప్పేదిగా నీకు ఉపమాన మిచ్చేదిగా ఉండాలి.

ఎ) ప్రతి పెద్ద కొనుగోలు (కారు మొదలైన సాధనాలు) వస్తువులన్నింటితో పాటు దాని యొక్క యజమాని యొక్క చేవ్రాలు అనగా దాన్ని ఏవిధంగా ఉపయోగించుకోవాలో తెల్పు పుస్తకం ఇవ్వబడును. నీవు ఆ పుస్తకము ననుసరించి పోనిచో అది నీకు పని చేయక పోవును.

బి) నీ జీవితానికి దేవుని వాక్యము (బైబిలు) యజమాని యొక్క సూచనయై యున్నది. ఖచ్చితమైన నడిపింపు లేకుండా దేవుడు నిన్ను రక్షింపడు, ఆయన్ని సేవించుటకు పిలువడు. అయితే నీవు తప్పక ఆయన పుస్తకం ద్వారా పోవలెను. కీర్తనలు 119 : 105, సామెతలు 3 : 5-6.

3. ఒక క్రైస్తవునికి దేవుని వాక్యము యొక్క ముఖ్య ఉద్దేశ్యమేమిటి ?

ఎ) దేవుని వాక్యం – సేవలో నిన్ను ముందుకు నడిపిస్తుంది. దైవజనుడు సన్నద్ధుడై ప్రతి సత్కార్యమునకు పూర్ణముగా సిద్ధపడి యుండునట్లు దైవావేశము వలన కలిగిన లేఖనములు.
2 తిమోథీ 3 : 16, 17 ఎఫెసీ 6 : 10-18.

బి) దేవుని వాక్యము నిన్ను ఆదుకొనును. ఇది బైబిలు నందు ఆత్మీయ ఆహారంగా ఉపమానించబడింది. చూడుము – యోబు 23 : 12 మరియు యిర్మీయా 15 : 16. ఇది సంపూర్ణమైనది మరియు సమానమైన దైవత్వం.

1. దేవుని వాక్యము పాల వంటిది. — 1 పేతురు 2 : 2
2. దేవుని వాక్యము తేనె వంటిది. — కీర్తనలు 119 : 103
3. దేవుని వాక్యము కనుపాప వంటిది. — సామెతలు 7 : 2, 25 : 11
4. దేవుని వాక్యము రొట్టె వంటిది. — లూకా 4 : 4
5. దేవుని వాక్యము నీళ్ళ వంటిది. — యెషయా 55 : 10-11, ఎఫెసీ. 5 : 26
6. దేవుని వాక్యము మాంసము వంటిది. — హెబ్రీ 5 : 12-14 1 కొరింథీ 3 : 12
7. దేవుని వాక్యము కూరగాయల వంటిది. — కీర్తనలు 78 : 24

సి) దేవుని వాక్యం ఆయనను సంతోష పెట్టుటకు నిన్ను పరిశుద్ధ పర్చును. కీర్తనలు 119 : 11 యోహాను 15 : 3.

4. బైబిలు పూర్తిగా నమ్మదగినదేనా ?

ఎ) ఇది దేవుని స్వరము వినే కన్నా ఎక్కువగా నమ్మదగినది. ఇది చాలా కష్టతరమైనట్టి అంశము. అన్ని అనుభవాల కంటే ఉన్నతమైనదిగా మనం తప్పక అర్థం చేసుకోవాలి. దేవుని ప్రత్యక్షత మరియు ఆయన స్వరం వినే కన్నా కూడా చాలా ఎక్కువగా నమ్మకమైనది మరియు ఖచ్చితమైనది. దేవుని వాక్యమని పేతురు ప్రస్తావించాడు. 1 పేతురు 1: 16-21. ఇది మత్తయి 17 : 1-9తో పోల్చబడినది.

బి) దేవుని వలన పలుక బడిన మాట ద్వారా ఈ విశ్వమును సృష్టించుట జరిగెను. హెబ్రీ 11: 3 కీర్తనలు 33 : 6 ఆది కాండము 1: 3.

5. నేను ఏ విధంగా బైబిలును నేర్చుకొంటాను ?

ఎ) పరిశుద్ధాత్మ దేవుడు నిన్ను సర్వ సత్యములోనికి నడిపించును మరియు బోధించును. దేవుడు మరికొన్ని సాధనముల ద్వారా (పుస్తకములు, టేపు రికార్డు, ప్రసంగీకులు మొదలగు) నీకు బోధించును. అయితే పూర్తిగా పరిశుద్ధాత్మ సత్యాన్ని బయలుపర్చును. యోహాను 14 : 26, 16 : 13-15.

బి) పొందిక చేయబడిన లేదా పోల్చబడిన లేఖనముల ద్వారా బైబిలును నేర్చుకొంటాము. నీ సొంత జ్ఞానం ద్వారా కాదు గాని దేవుని పరిశుద్ధాత్మునిచే బోధింపబడును. నేను నీ ధర్మశాస్త్రము నందు ఆశ్చర్యమైన సంగతులను చూచునట్లు నా కన్నులు తెరువుము. కీర్తనలు 119 18.

6. బైబిలు యొక్క క్లుప్త కథ.

ఎ) 66 పుస్తకములు, 39 పాత నిబంధనలో మరియు 27 క్రొత్త నిబంధనలో కలవు.

బి) 40 మంది కంటె ఎక్కువ మంది ద్వారా వ్రాయబడెను.

సి) ఒక మనిషి ద్వారా వ్రాయబడినట్లుగా అన్నియు క్రమంగా పొందుపర్చబడినవి. ఎందుకనగా ఈ 66 పుస్తకముల గ్రంథకర్త పరిశుద్ధాత్ముడే గనుక. 2 పేతురు 1: 21.

డి) 2000 సం॥ల కాలానికి పూర్వం వ్రాయబడింది.

ఇ) ప్రతి జీవికిని సంబంధించిన చరిత్ర, ప్రవచనములు, శాస్త్రము (విద్య) ఇందు పొందుపర్చబడెను.

ఎఫ్) ఒకటి కాదనేది లేదు.

బైబిలుకు సంబంధించిన ప్రఖ్యాతి గాంచినట్టి వాక్యము చదువుము.

దేవుని యొక్క మనస్సును తెలుపుతుంది బైబిలు. మానవుని యొక్క స్థితి, రక్షణా మార్గము, పాపుల యొక్క ఆపద (నాశనం) మరియు విశ్వాసుల యొక్క సంతోషం గూర్చి తెల్పేది బైబిలు. దాని వ్యాఖ్యానాలు పరిశుద్ధము, దాని ఆజ్ఞలు కట్టబడినవి, దాని చరిత్రలన్ని సత్యములు మరియు దాని నిర్ణయాలు మారనివి. జ్ఞానము కలిగి

యుండుటకు దాన్ని చదువుము, సురక్షితముగా నుండుటకు దాన్ని నమ్ముము, మరియు పరిశుద్ధముగా నుండుటకు దాన్ని అభ్యాసము చేయుము. అది నిన్ను నడుపుటకు వెలుగును, ఆదుకొనుటకు ఆహారమునై యున్నది. మరియు సంతోషం నీకు లాభించుటకు ఆదరణయై యున్నది. అది ప్రయాణికుని పటము, యాత్రికుని దుడ్డు కఱ్ఱ, నావికుని యొక్క దిక్సూచి, సైనికుని యొక్క ఖడ్గమును మరియు క్రైస్తవుల రాజశాసనము లేదా స్వతంత్ర పత్రికయై యున్నది.

ఇక్కడ పరదైసు నిర్మించబడ్డది, పరలోకము తెరువబడెను. మరియు పాతాళము యొక్క తలుపులు తెరవ లేదా తెలియబడెను. క్రీస్తు దాని గొప్ప విషయము, మన మంచితనము దానియొక్క అమరిక, మరియు దేవుని మహిమ దాని అంతము. అది జ్ఞాపకముంచును, హృదయాన్ని, మనస్సును ఏలును మరియు పాదములను నడుపును.

దీనిని నెమ్మదిగా, పదే పదే, ప్రార్థనా పూర్వకముగా చదువుము. ఇది నా యొక్క భాగ్యము, మహిమ యొక్క పరదైసు మరియు సంతోషముల యొక్క నది. ఇది జీవములో నీకియ్యబడెను, తీర్పు నందు తెరువబడును మరియు ఎల్లప్పుడూ గుర్తుచేయబడి యుండును.ఇది ఉన్నతమైన బాధ్యతను సేకరించును, గొప్ప పేదవారికి బహుమానము మరియు దాని పరిశుద్ధ సమృద్ధిని కొంచెము చేయువారికి శిక్ష నిచ్చును.

సంబంధిత ప్రశ్నలు :

ఎ) నేను చదువుట ఎక్కడ ప్రారంభించాలి ?

ఒక యువ క్రైస్తవునిగా నీ పరలోకపు తండ్రితో నూతన సంబంధాన్ని చూపే ఉన్నతమైన స్థలములమీద దృష్టి నుంచవలెను. యోహాను సువార్త, 1 యోహాను పత్రిక మరియు కీర్తనలు 119వ అధ్యాము. ఇవి ప్రారంభించుటకు ఉన్నతమైనవి.

1. నీవు ప్రభువైన యేసు క్రీస్తు నందు విశ్వాసముంచుటకు ఈ యొక్క యోహాను సువార్త వ్రాయబడెను. యోహాను 20 : 31..

2. నీవు రక్షణయొక్క సంపూర్తి అభయమును కలిగి యుండుటకు 1 యోహాను పత్రిక వ్రాయబడెను. 1 యోహాను 5 : 13.

3. దేవుని వాక్యము కొరకు మానవుల ప్రేమపై ఈ బైబిల్ నందు గల గొప్ప లేదా పెద్ద అధ్యాయము 119 కీర్తన[illegible]

1. నీవు క్రమేపీ చదువుచుండగా దాన్ని అర్థం చేసుకొనుటకు పరిశుద్ధాత్మను అడుగుము.

2. దాన్ని గూర్చి నిరాశ జెందకు, నీవు ఎప్పుడు సిద్ధంగా నుంటావో అనగా తన సమయంలో దేవుడు దాన్ని నీకు తెలియజేయును. యోహాను 16 : 12.

3. నీవు అర్థం చేసుకొన్న దానిపై జీవించుటకు జాగ్రత్తగా నుండుము. దేవుడు నీవు నడిపింపగల దాని కంటే ఎక్కువ ఇవ్వడు. నీవు నేర్చుకొనుచున్న విషయాలన్నింటిలోనీవు అభ్యాసం చేస్తున్న కొద్దీ దేవుడు నిన్ను ఎక్కువగా ముందుకు నడుపును.

4. దేవుని వాక్యన్ని నమ్ముచూ దాన్ని ప్రసంగించి, బోధించే చర్చికి విశ్వాసముతో హాజరుకమ్ము.

ప్రశ్నలు

పేరు : -------------------------------------------

## పాఠము - 5
## దేవుని వాక్యము

1. ఈ క్రింది వాక్యలననుసరించి దేవుని వాక్యము మన రక్షణలో ఎట్టి చురుకుదనం కలిగియున్నదో క్లుప్తంగా వివరించుము.

ఎ) 1 పేతురు 1 : 23

బి) రోమా 10 : 17

సి) యాకోబు 1 : 21

2. 1 కొరింథీ 15 : 1–4 ప్రకారం సువార్త యొక్క నాలుగు ముఖ్య విధానాలు ఏమిటి ?

ఎ)

బి)

సి)

డి)

3. క్రైస్తవుల జీవితములో దేవుని వాక్యము యొక్క ముఖ్య ఉద్దేశ్యము ఏమిటి ?

ఎ)

బి)

సి)

4. 2 తిమోతి 3 : 16–17 నుండి మనం అర్థం చేసుకొన్న అన్ని లేఖనముల యొక్క ప్రయోజనమేమిటి ?

ఎ)

బి)

సి)

డి)

5. ఎందుకు దేవుని వాక్యాన్ని నీ జీవితానికి పోల్చుకోవాలో క్లుప్తంగా వివరించుము.

6. నీ యొక్క భౌతిక శరీరము క్రమంగా పని చేయుటకు ఆహారం అవసరమైనట్లు నీ ఆత్మీయ శరీరానికి కూడా ఆహారం అవసరం. అని తెల్పే రిఫరెన్సులు రెండు ఇమ్ము.

ఎ)

బి)

7. 2 పేతురు 1 : 16–21 ప్రకారం బైబిలు ---------------- కంటే ------------- యై యున్నది.

8. ఆదికాండము 1 మరియు 2 అధ్యాయాల ప్రకారం మానవ పరిణామ సిద్ధాంతం అంతా అబద్ధం. ఈ విషయానుకూలంగా మనం ఈ క్రింది వాక్యల ద్వారా ఏమి నేర్చుకొంటాము.

ఎ) హెబ్రీ 11 : 3

బి) కీర్తనలు 33 : 6

9. మనం నాలుగవ పాఠం నుండి నేర్చుకున్నది ------------ మనలను సర్వసత్యములోనికి నడుపును. ------------------ లేఖనముల ద్వారా మనం బైబిల్‌ని నేర్చుకొనెదము. మరియు దేవుని ఆత్మ నీకు బోధించుటకు ------------------ పై ఆధారపడి యున్నది.

10. 1 కొరింథి 2 : 9–16 ప్రకారం నశించు ప్రజలు బైబిలు ఏమి బోధిస్తుందో ఎందుకు అర్థం చేసుకోలేక పోవుచున్నారు.

11. ఈ పాఠము యొక్క ముఖ్యాంశమును క్లుప్తంగా వివరించుము.

కంఠస్థ వాక్యములు : ఈ వాక్యములను పేపరు వెనుకవైపు వ్రాయుము.

2 పేతురు 1 : 21 కీర్తనలు 119 : 9 2 తిమోతి 3 : 16–17.

సత్యము లేదా అసత్యము :

1. బైబిలు ఓ మానవునిచే వ్రాయబడిన మరొక మత పరమైన పుస్తకము. (        )
2. ఫాదిరి గారి ద్వారా లేదా రూపింపబడిన పుస్తక బోధ ద్వారా మాత్రమే బైబిలును అర్థం చేసుకోగలం. (        )
3. లేఖనాల యొక్క సత్యార్థాన్ని అవగాహన చేసుకోవడానికి మనం తప్పక గ్రీకు మరియు హెబ్రీ బాష చదువవలెను. (        )

ఈ పాఠమునకు సంబంధించి లేదా మరో పాఠమునకు సంబంధించినవైనా ఏవేని ప్రశ్నలుంటే వ్రాయుము.